TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 01 జనవరి - 2025 | 5పేజీ

# నూతన సంవత్సరంలో విద్యార్థులు ప్రగతి సాధించాలి

## గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్య

## ప్రతి విద్యార్థి నూతన ఆలోచనలతో ముందుకు సాగాలి

## నవోదయ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్

## ఘనంగా కోచింగ్ సెంటరులో 2025 నూతన సంవత్సర వేడుకలు





**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 31) :** నూతన సంవత్సరంలో విద్యార్థులు ప్రగతి సాధించాలని నవోదయ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని నవోదయ యూనివర్సల్ కోచింగ్ సెంటరులో విద్యార్థులతో కలిసి 2025 నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. నూతన 2025 సంవత్సరంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నవోదయ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ మాట్లాడుతూ...ప్రతి నూతన సంవత్సరం కొత్త అవకాశాలను కల్పిస్తుందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రగతి సాధించాలని కోరారు. గత 5 సంవత్సరాల నుండి తమ యూనివర్సల్ కోచింగ్ సెంటరును నడిపిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. అత్యధిక సీట్లతో తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ అగ్రభాగంలో దూసుకెళ్తుందని అన్నారు. 2024 సంవత్సరంలో ఎదురైనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నూతన ఏడాదిలో మరింత పట్టుదల కృషితో సవాళ్ళను అధిగమించి విజయాలను కైవసం చేసుకోవాలని కోరారు. చెడును వదిలిపెట్టి.. మంచిని స్వీకరించాలని కోరారు. గత అనుభవాలను నెమరు వేసుకుంటూ పొరపాట్లకు తావు లేకుండా ప్రతి విద్యార్థి నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా నూతన సంవత్సరంలో అత్యధిక నవోదయ సీట్లు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి, యూనివర్సల్ కోచింగ్ సెంటర్ కు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. నవోదయ సీట్లు సాధించేందుకు తమ యూనివర్సల్ కోచింగ్ ప్రత్యేక కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు సలువాల నర్సింహ మాట్లాడుతూ.. విద్యార్థులంతా చెడును వదిలిపెట్టి... మంచిని స్వీకరించాలని కోరారు. విద్యార్థులు నూతన సంవత్సరంలో మరింత పట్టుదల కృషితో సవాళ్ళను అధిగమించి విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ అధ్యాపకులు ధనంజయ్ మాట్లాడుతూ... 2025 నూతన సంవత్సరం ప్రతి విద్యార్థికి గెలుపు నందించే సంవత్సరం కావాలని కోరుకుంటూ విద్యార్థులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులంతా ఇష్టపడి చదివి పట్టుదలతో నవోదయ సీట్లు సాధించాలని కోరారు. నూతన సంవత్సర వేడుకల్లో యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చెరుకూరి రాజు, యూనివర్సల్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందం విష్ణు, నాగేష్, జైపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## యువతీ, యువకులు తల్లిదండ్రులకు సంతోషంగా ఉండాలి

## సిఐ కృష్ణంరాజు

## హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 31):.** మేడిపల్లి గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, తల్లిదండ్రులతో సంతోషంగా ఉండాలని పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలందరికీ సీఐ కృష్ణరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరములో సుఖాలు కష్టాలు అనుభవించి, కొత్త సంవత్సరంలో మంచి నిర్ణయాలతో, భవిష్యత్తులో మంచి జీవితం గడపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా నూతన సంవత్సరం సందర్భంగా మద్యం, మత్తులో చిత్తుకావొద్దని, ప్రజలందరి భవిష్యత్తు బాగుండాలని కోరారు. ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## యాచారం సీఐ నరసింహారావు




**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 31):.** యాచారం మండల ప్రజలకు , అధికారులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు యువతి యువకులకు యాచారం సీఐ నరసింహారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్త సంవత్సరంలో సంతోషంగా, ఆరోగ్యకరంగా ఉండాలని కోరారు. ప్రేమ అనురాగాలతో, ఆనందంగా, శాంతి సంతోషాలతో నిండిపోవాలని ఆశిస్తూ జీవితంలో ప్రతి ఒక్కరు కొత్త అడుగులు వేయాలని కోరారు.

# మహోన్నతమైన రతన్ టాటా కు భారతరత్న ఇవ్వాలి : కాసాల



**చండూర్ డిసెంబర్ 31 (శాసనసభ న్యూస్) :** జీవితకాలం దేశ సేవకే అంకితమైనటువంటి మహోన్నతమైన రతన్ టాటాకు దేశ సర్వోన్నత పురస్కారమైన భారతరత్న ఇవ్వాలని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ప్రజలే తన కుటుంబం అని భావించి సర్వసం దేశానికే అంకితం చేశారని పేర్కొన్నారు. మంగళవారం ఆయన శాసనసభ ప్రతినిధితో మాట్లాడుతూ నూటికో, కోటికో రతన్ టాటా లాంటి మహనీయులు జన్మిస్తారని వారు బతికుండగానే భారతరత్న దక్కి ఉంటే బాగుండేదని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ



**చండూర్ డిసెంబర్ 31 (శాసనసభ న్యూస్) :** ప్రాథమిక పాఠశాల బోడంగిపర్తిలో లయన్స్ క్లబ్ ఆఫ్ నలగొండ సభ్యులు ఎమ్ జె ఎఫ్ లైయన్స్ మదన్మోహన్ రేపాల దాతృత్వంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రి సుమారు పదివేల రూపాయల విలువగలవి అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ రేపాల మదన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత చదువులను అధిరోహించాలని అలాగే శారీరిక దృఢత్వం కోసం ఆటలను ఆడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎన్ పిచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.భాస్కరు, సహ ఉపాధ్యాయులు పి. గంగాధర్, ఏ.శ్యాం కుమార్, చౌకీసింగ్, గంట ప్రసాద్, బి శ్రీనివాసులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆషిక పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మహనీయుని అవమానించిన వారికి పుట్టగతులు ఉండవు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 31 :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. సిపిఎం దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్లో పదేపదే అంబేద్కర్ను పేరును స్మరించకుండా దేవుని స్మరిస్తే స్వర్గానికి పోతారని వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం అంటరానితనం కోసం తన జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని గుర్తు చేశారు. అలాంటి అంబేద్కర్ను అవమానించడం సిగ్గుచేటని అన్నారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ అపార విజ్ఞానవంతుడని కొనియాడుతుంటే భారతదేశంలో మతోన్మాద బిజెపి అంబేద్కర్ను అవహేళన చేయడం సరైనది కాదన్నారు. దేశ సంపదను అంబానీ ఆదాని లాంటి కార్పోటు శక్తులకు దార దత్తం చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలన్నారు. పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర హెూం శాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బేసిరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్ధించడం సరైనది కాదని హెచ్చరించారు. తక్షణమే అంబేద్కర్ పై చేసిన అమిత్ షా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాంచందర్, జగదీష్, చంద్రమోహన్, ఏర్పుల నర్సింహ, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్యాం సుందర్, జంగయ్య, అంజయ్య, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, పంది జగన్, నర్సిరెడ్డి, సుమలత, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా సంకల్పం



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 31 :** మనమంతా నూతన సంవత్సరం 2025 లోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి, నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నానని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ఈ సంవత్సరం మీకు సమృద్ధిగా విజయాన్ని, మంచి ఆరోగ్యాన్ని, అంతులేని శ్రేయస్సును తెస్తుందని ఆశిస్తున్నాను. మనమంతా కలిసి ఒక సంఘటన శక్తిగా ఏర్పడి నియోజకవర్గ పురోగతి, అందరి సంక్షేమం కోసం మరింత భాధ్యతతో కృషి చేయాలని ఈ సందర్భంగా సంకల్పించుకుందాం. ఉజ్వల భవిష్యత్తు కోసం గొప్ప సంకల్పంతో ఈ సంవత్సరాన్ని స్వాగతిద్దాం.మన నియోజకవర్గాన్ని సుస్థిరంగా అభివృద్ధి చేయాలనే నా సంకల్పంతో చేతులు కలిపి,ఈ ప్రయాణంలో నాతో నడుస్తున్న మీ అందరికీ ధన్యవాదాలు. మరొక్కసారి దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.

# చండూర్ పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**చండూర్ డిసెంబర్ 31 (శాసనసభ న్యూస్):** ఎన్నో కష్టనష్టాలను ఆటుపోట్లను ఎదుర్కొని 2025 నూతన సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా చండూర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రాణాపాయం లేకుండా ఇతరులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిబంధనలు పాటించాలి.నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలి . మద్యం తాగి వాహనాలు నడపరాదు.మీ జీవితాల్లో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో పంచుకునే విధంగా ఉండాలి. మీ అందరికీ శుభం జరగాలి. 2025 సంవత్సరం మీ అందరికీ అంతా మంచే జరగాలి. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.